# ఘనంగా పోలేరమ్మ జాతర





జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 17 :- బషీరాబాద్ మండలంలోని కొర్విచేడ్ ఘనిలో శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పోలేరమ్మ ను దర్శించుకున్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పోలేరమ్మ కృప నియోజక వర్గ ప్రజల మిద్ద ఉండలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లను తొలగించాలంటూ గడ్డపోతారం గ్రామస్తులు తాసిల్దార్ కి వినతి పత్రం



జిన్నారం జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండల కేంద్రంలోని గడ్డపోతరం గ్రామపంచాయతీ పరిధిలో అధిక సంఖ్యలో బోగస్ ఓట్లు గుర్తుతెలియని ఓట్లు ఉన్నందున వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.మరియు గ్రామ పరిధిలోని నూతన ఓటర్ల అడ్రస్సు సరిగా ఉన్న ఓటు పోలింగ్ బూతులు మాత్రం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వచ్చాయి ఇలాంటి ఓట్లను సరిచేసి చూడగలరని తాసిల్దార్ జిన్నారం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరేశం గౌడ్ నాగరాజు బాలయ్య రాజు గోపాల్ గ్రామస్తులు తదితరులుహౌపాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమ్మెలో పాల్గొనకండి: జీ.ఎం. ఎన్. సుధాకర రావు.



**పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్:-** సింగరేణి భూ నిర్వాసితుల వాహన యజమానులు తమ సమస్యలు పరిష్కరించని యెడల వారి అసోసియేషన్ ఈనెల 20వ తేదీ నుండి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి యాజమాన్యం స్థానిక అద్దె వాహన యజమానులతో శుక్రవారం జి.ఎం.కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు మాట్లాడుతూ లోక్ సభ, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహన యజమానులు సమ్మెలో పాల్గొనడం చట్ట వ్యతిరేకమని, కావున సమ్మెలో పాల్గొనకూడదని తెలియజేశారు. దీనికి అద్దె వాహన యజమానులు సహకరించి యధావిధిగా వాహనాలు నడపాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ ఓ టు జిఎంలు జి. రఘుపతి, బి. సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. రాజేందర్, ఎన్. రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి వివిధ గనుల విభాగాల అధిపతులు, అద్దె వాహన యజమానులు అవినాష్ , ప్రసాద్, రోడ్డ శ్రీనివాస్, గుర్రం సదానందం, జి. శ్రీనివాస్, సత్యం, జీ. కృష్ణ తదితరులు ఉన్నారు.

# దొరవారికుంటను కాపాడండి అంటూ గ్రామస్తులు ఆవేదన



పటాన్ చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని 26వ సర్వేనెంబర్ దొరవారికుంట నుండి 24.25 సర్వేనెంబర్ గల గాదె విజయ్ కుమార్ పట్టాదారుని కి సంబంధించిన పొలానికి దొరవా రికుంట నుండి సర్వేనెంబర్ 26 శిఖం భూమి నుండి సర్వేనెంబర్ 24 25 గాదె విజయ్ కుమార్ పొలానికి జెసిబి తోని రాత్రి వేళల్లో రోడ్డు రహదారి నిర్మాణం పనులు మరమ్మతులు చేయించడం జరుగుతుంది గ్రామస్తులు అడ్డుకోవడంతో గత ప్రభుత్వ హాయంలోమంగంపేట గ్రామపంచాయతీ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి తీర్మానించడం జరిగి ంది అని అన్నారు ఇది ఎంతవరకు న్యాయమని గ్రామ సభ ఏర్పాటు చేయకుండా గ్రామ ఈవో శ్రీలత గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు గ్రామస్తులకు చెప్పకుండా ఈ యొక్క సర్వే నంబర్లు 24 25 పట్టాదా రునికి రహదారి ఏర్పాటు చేయడం ఎంతవరకు న్యాయమని గ్రామస్తులు వాపోయారు గత నెల నాలుగవ తారీకు ఎమ్మార్వో దృష్టికి తీసుకు పోయి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లగా ఎలక్షన్ కోడ్ ఉండడంతో సెక్షన్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు ఇకనైనా పాలనాధికారి ఎమ్మార్వో ఈవో.దొరవారికుంటను కాపాడి మంగంపేట గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు లేనియెడల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి కూడా వెనకాడే ప్రసక్తి లేదని మంగంపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# కార్మిక శాఖకు మంత్రిని వెల్ఫేర్ బోర్డుకు చైర్మన్ ను నియమించాలి



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచిన కూడా ఇప్పటివరకు కార్మిక శాఖ మంత్రి ని కేటాయించలేదని వెంటనే ఆ శాఖకు మంత్రిని నియమించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో బుధవారం స్వామి మాట్లాడుతూ కార్మిక శాఖకు మంత్రి నీ వెల్ఫేబోడుకు చైర్మన్ ను నియమించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డుకు ఆధార్ తో బయోమెట్రిక్ అనుసంధానం చేయడంతో పాత కార్డు లో పేర్లలో తప్పుడు దొర్లకంతో కార్మికులు కార్డు రెన్యువల్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ , సురేష్, ఎస్ కే షరీఫ్, సంపత్ , సంతోష్, రాయమల్లు సంతోష్ రాములుహౌపాల్గొన్నారు.